**Theme: Leadership for Equity, Diversity and Inclusion**

**Shri Syed Samdani**
Head Master
Mandal Parishad Primary School, Bakrichepyala Siddipet, Urban Mandal Telangana
Email id: samdanisyed77@gmail.com
Mobile no.: 9912880003

**ప్రత్యేకత:** **Teaching with TLM**

**అవార్డులు:** **2014 లో Dist. Level Best Teacher Award**
**2016 లో Telangana State Best Teacher Award**
**2016 లో Mother Therese Award**
**2017 లో MVLA Maharashta Award**
**FLN & Nishta Resource Person & School Complex Resource Person గా** విధులు నిర్వహించాను.
**2001 DSC ద్వారా First Appointment అయ్యి ప్రస్తుత పాఠశాలలో 2019** ఫిబ్రవరి నుండి పనిచేయుచున్నాను.

నాది మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బక్రిసుప్యాల సిద్దిపేట అర్బన్ మండలం సిద్దిపేట జిల్లా సిద్దిపేట. మా పాఠశాలలో ప్రతిరోజు ఉదయం 9 గంటలకు ముందే విద్యార్థులు ఉపాధ్యాయులు చేరుకుంటాము. విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా అన్నట్లు అత్యంత క్రమశిక్షణతో ప్రార్ధన గీతం ఆలపిస్తారు. ప్రార్థన తర్వాత విద్యార్థులు వారికి నచ్చిన ఒక ఆంగ్ల రైమ్, తెలుగు పద్యం, జీకే, మాథ్స్, టేబుల్ మరియు న్యూస్ పేపర్ రీడింగ్ తెలుగు పదాలు, ఇంగ్లీష్ పదాలు, ఒక కథ, ఒక గేయము మరియు ఏదైనా ఒక నచ్చిన అంశంపై రెండు నిమిషాలు నిర్భయంగా స్పీచ్ ఇస్తారు, తర్వాత <u>March Fast One Round in School Ground</u> లో చేసి ఎవరి తరగతులకు వారు చక్కగా క్రమశిక్షణతో వెళ్తారు.

ప్రతి రెండు రోజులకు ఒకసారి విద్యార్థులకు లైబ్రరీ బుక్స్, స్టోరీ బుక్స్, కథల పుస్తకాలు ఇచ్చి లైబ్రరీ రిజిస్టర్ లో నమోదు చేస్తారు. లైబ్రరీ రిజిస్టర్ నిర్వహణ బాధ్యతను 5 వ తరగతిలో చురుకైన విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఇవ్వడం మరియు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో జరుగుతుంది.

ప్రతి రెండు రోజులకు ఒకసారి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్టులలో డిక్టేషన్ నిర్వహించి విద్యార్థుల యొక్క ప్రగతిని అంచనా వేస్తాను.

విద్యా సంవత్సరంలో వచ్చే వివిధ పండుగల గురించి విద్యార్థులకు వివరించి విద్యార్థులచే ఆయా పండగలపై మాట్లాడిస్తాము తద్వారా విద్యార్థులందరూ ఆయా పండగల ప్రాముఖ్యతను విశేషాలను చాలా సులువుగా తెలుసుకోగలుగుతారు.

పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా లైబ్రరీ పీరియడ్ మరియు డ్రాయింగ్ పీరియడ్ మరియు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పెయింటింగ్ పీరియడ్లను నిర్వహించి వారిలో వారి ఆసక్తి అనుగుణంగా బోధిస్తూ వారిలో నూతన ఉత్సాహాన్ని కలిగిస్తున్నాము.

## TECHIJNG WITH TEACHNG LEARNING METHOD (TLM)

మధ్యాహ్న భోజనం సమయంలో ఐదు నిమిషాలు విద్యార్థులతో సహా భోజనం చేస్తూ వారితో  మాథ్స్ టేబుల్స్(ఎక్కాలు) చదివిస్తున్నాము. దీనివల్ల ఎక్కాలు( టేబుల్స్) రానివారు కూడా శ్రద్ధగా విని నేర్చుకుంటున్నారు. వారానికి ఒకరోజు శనివారం డ్రాయింగ్ పోటీలు, పెయింటింగ్ కాంపిటేషన్ లు నిర్వహించి విజేతలకు బహుమతులను అందిస్తున్నాము.

## SACKS TIME WITH STUDNETS

చేతి వ్రాత  పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి చేతిరాతను చాలా మెరుగుపరచుచున్నాము. చేతిరాత బాగా రాస్తున్న విద్యార్థులకు మార్నింగ్ ప్రేయర్ లో బహుమతులు అందించి వారిలో ఉత్సాహాన్ని కలిగిస్తున్నాము.మధ్యాహ్న భోజనం చేసే ముందు మరియు తర్వాత సబ్బు నీటితో శుభ్రపరిచే విధానాన్ని వారికి తెలియపరచి చేతి గోళ్లు మరియు పంటి శుభ్రత, నోటి శుభ్రత, శరీర శుభ్రత పరిశుభ్రత, ప్రతిరోజు విధిగా స్నానం చేసి ఉతికిన బట్టలు వేసుకొని వచ్చే విధంగా విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నాము.



**PLAY WAY METHOD OF TEACHING**

ప్రతినెల మూడవ శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించి, పాఠశాల అభివృద్ధిలో వారు తప్పకుండా సహకరించే విధంగా ప్రోత్సహిస్తున్నాము. ప్రతి విద్యార్థి ఆంగ్లంలో దారాళంగా మాట్లాడే విధంగా తగినంత ప్రోత్సాహాన్ని అందిస్తున్నాము. ప్రతి శనివారం గేమ్స్ ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎదిగేలా కృషి చేస్తున్నాము.

**CONDUCTING PARENT TEACHER MEETING**

మా పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చాలా అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులు విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా నేను ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సాహంగా పనిచేస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నాను. విద్యార్థులకు పాఠ్యాంశాలను **TLM** తోనే బోధిస్తూ మంచి అవగాహన కల్పిస్తున్నాను. స్వయంగా విద్యార్థులే **TLM** తయారు చేసే విధంగా వారికి తగిన సామాగ్రిని ఇచ్చి ప్రోత్సహిస్తున్నాను **PROJECT WORK** లను విద్యార్థులకు వ్యక్తిగతంగాను, జట్టు గాను ఇచ్చి వారిలో ప్రాజెక్టు పైన మంచి అవగాహన వచ్చే విధంగా ప్రోత్సహిస్తున్నాను.



**HONBLE DIST. EDUCATIONAL OFFICER VIST TO OUR SCHOOL**

5th తెలుగు, 4th తెలుగు, 3rd తెలుగు, 2nd తెలుగు అదేవిధంగా 2nd to 5th classes వరకు ఇంగ్లీషులో వచ్చే గేయాలను గాని, ఇంగ్లీష్ రైమ్స్ గాని అభినయం ద్వారా చేసి వారితో చేయిస్తున్నాను. ప్రతి విద్యార్థి ఉత్సాహంగా అభినయం చేస్తూ పాడటం వల్ల ఇంటివద్ద విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థుల absenties తగ్గి రెగ్యులర్ గా విద్యార్థులు పాఠశాలకు హాజరవుతున్నారు.

ప్రతి నెల 100% హాజరైన విద్యార్థులకు మార్నింగ్ ప్రేయర్ లో బహుమతులు అందజేయడం జరుగుచున్నది. Low Cost No Cost విధానంలో T.L.M తయారు చేసి పాఠశాలకు అనుగుణంగా విద్యార్థులకు అందిస్తున్నాను.

తరగతిలో చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని A,B,C గ్రూపులుగా చేసి వారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చి వారిలో పోటీ తత్వాన్ని పెంపొందిస్తున్నాను.

**TEACHING WITH ART AND CRAFT**

ఇండోర్ గేమ్స్, అవుట్ డోర్ గేమ్స్ నిర్వహించి వారిలో ఆటల పట్ల ఉత్సాహాన్ని కలిగించే విధానంగా చేస్తున్నాను. క్యారమ్, చెస్, పజిల్స్, జీకే, క్విజ్ పాటల పోటీలు వంటివి ఇండోర్ గేమ్స్ గా నిర్వహిస్తున్నాను. అదేవిధంగా కబడి, కొక్కో, రింగ్, వాలీబాల్, క్రికెట్, స్కిప్పింగ్, దాగుడుమూతలు, మ్యూజికల్ చైర్ లాంటివి అవుట్ డోర్ గేమ్స్ నిర్వహిస్తూ విద్యార్థులలో ఆటల పట్ల ఆనందాన్ని కలిగేలా స్ఫూర్తిని నింపుతున్నాను.

మా పాఠశాలలో ప్రతి నెల విద్యార్థుల ఆరోగ్యం కొరకై మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. మా జిల్లా విద్యాశాఖాదికారి శ్రీ ఎల్లెంకి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీ బేతి భాస్కర్ గారు మా పాఠశాలను సందర్శించి ప్రశంసలు కురిపించారు మా మండల విధ్యాశాఖాధికారి శ్రీ రాజప్రభాకర్ రెడ్డి గారు మరియు స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శ్రీ విజయకుమార్ గారు మాకు తగు సూచనలు సలహాలు ఇచ్చి ప్రోత్సాహిస్తారు మా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ దారం నాగేందర్ రెడ్డి గారు మా పాఠశాలను సందర్శంచి తగిన సూకానలు సలహాలు ఇచ్చి పాఠశాల మరియు విద్యార్థుల అభివృద్ధిని కోరుకుంటారు.

**CONDUCTING MEDICAL CAMP**

ప్రస్తుతం మా పాఠశాలలో కంప్యూటర్ విద్య బోధించడానికి కంప్యూటర్లు కొరత ఉన్నది కాబట్టి కంప్యూటర్ విద్య నేర్పడానికి కంప్యూటర్లు అవసరమై ఉన్నవి మా పాఠశాలలో మా సహాయ ఉపాధ్యాయులు సప్న మేడం గారు శ్రీ జనార్ధన్ సార్ గారు ఉమామహేశ్వరి మేడం గారు చాలా అంకితభావంతో పనిచేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి అహర్నిశలు పాటుపడుచున్నాము .

మా పాఠశాలలో విద్యాబోధన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ద్వారా మరియు ఆటపాటల ద్వారా విద్యార్థులను ఉత్సాహపరిచి తగిన విధంగా వారిలో జీకే మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కాంపిటీషన్ నిర్వహించి విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొందిస్తున్నాం అదేవిధంగా ప్రతిరోజు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ప్రతి నెల చివరిలో వారికి బహుమతులు ప్రధానం చేస్తున్నాం. ప్రతి నెల 3వ శనివారం విద్యార్థుల తల్లి తండ్రులతో సమావేశం నిర్వహించి పాఠశాల అభివృధికి పాటుపడుచున్నాను. కేవలం వారం రోజులలో 100 పద్యాలను కంఠస్థం చేసి మా పాఠశాల విద్యార్థులు బహుమతులు అందుకున్నారు

కృతజ్ఞతలు